**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.08-12-2018.**

# మహిళల ఆత్మరక్షణ నైపుణ్యాలపై శిక్షణా

సమాజంలో మహిళల ఆత్మరక్షణ నైపుణ్యాలపై వాసవ్య మహిళా మండలి, మహిళా మిత్ర, విజయవాడ పోలీస్ శాఖ మరియు హెచ్‌సిఎల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ది.08.12.18న వాసవ్య మహిళా మండలిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ది.08.12.18 నుండి 14.12.2018 వరకు (వారం రోజుల పాటు) నిర్వహించే ఈ కార్యక్రమానికి విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు ముఖ్య అతిధిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుత జీవన విధానంలో మహిళలకు ఆత్మ రక్షణ చాలా ప్రాముఖ్యమని, ముఖ్యంగా శారీరక నైపుణ్యాలను ఆచరణలో పెట్టేందుకు మానసిక దృఢత్వం తోడవ్వాలన్నారు. మహిళల జోలికి వస్తే చాలా ప్రమాదమని భావించే స్థాయికి మహిళా శక్తి ఎదగాలని, ఆత్మ రక్షణ నైపుణ్యాలను మహిళలు విజయవంతంగా మెరుగుపర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మహిళా సమస్యలు మరియు మహిళలకు ఉండే చిన్న చిన్న ఇబ్బందులను నెల వారీగా పరిష్కరించుకునేందుకు పరిష్కరించేందుకు, చిన్న చిన్న సమస్యలను స్థానికంగా సామరస్యంగా మాట్లాడుకుని పరిష్కరించుకునేందుకు విజయవాడ నగరంలో ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో మహిళా మిత్ర సభ్యులు, కోఆర్డినేటర్లు మరియు స్థానిక పెద్దల దృష్టికి తీసుకువెళ్ళడం ద్వారా పరిష్కరించుకోవడం, ముఖ్యంగా కుటుంబంలో నెలకొన్న సమస్యలు మరియు వివాదాలు ఇప్పటికే చాలా వరకు మహిళా మిత్ర ద్వారా పరిష్కరించడం జరిగిందని ఈ ప్రక్రియ సత్ఫలితాలు ఇస్తున్నాయని ఆయన తెలియజేశారు.

ఇందులో భాగంగా కళాశాలలు మరియు పాఠశాలల్లో అవగాహనా తరగతులు నిర్వహించడం, మహిళలు బయటకు చెప్పుకోలేని విషయాల గురించి ఆయా ప్రదేశాల్లో ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే నగరంలో ఈవ్‌టీజింగ్‌ను కట్టడి చేయడానికి ఈవ్‌టీజర్‌లను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతోందని ముఖ్యంగా ఈవ్‌టీజింగ్‌పై కౌన్సిలింగ్ నిర్వహించిన వ్యక్తులు తిరిగి ఈవ్‌టీజింగ్‌కు పాల్పడిన సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటం సత్ఫలితాలకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం ఆత్మ రక్షణ నైపుణ్యాలు నేర్చుకుని శిక్షకులైన వారు తిరిగి మరికొంత మందికి శిక్షణ ఇవ్వడం, వాళ్ళు మరికొంత మందికి శిక్షణ ఇవ్వడం ద్వారా అంచెలంచెలుగా ఈ సంఖ్య పెరిగి జనవరి నెల 2వ తేదీ నాటికి సుమారు ఒక లక్ష మంది సైన్యం తయారు కావాలన్నది ప్రధాన ఉద్దేశ్యంగా ఆయన తెలియజేస్తూ ఇందుకు పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ సుశిక్షితులైన మహిళా సైనికుల ద్వారా విజయవాడ నగరంలో మహిళల పట్ల అసభ్యంగా, అనుచితంగా ప్రవర్తిస్తే ప్రమాదమనే భయాన్ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం ఒక ఉద్యమంగా కొనసాగి విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ నగర క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపి-1 గజరావు భూపాల్ ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపి-2 శ్రీ వెంకటప్పల నాయుడు ఐపిఎస్, వాసవ్య మహిళామండలి శ్రీమతి డా॥కీర్తి, శ్రీమతి రేష్మి, ప్రముఖ వైద్యులు డా॥ సమరం, మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు, సెంట్రల్ జోన్ ఏసిపి శ్రీ అంకినీడు ప్రసాద్, శిక్షకులు శ్రీమతి వి.లక్ష్మి, శ్రీ రవి, మహిళా మిత్ర కోఆర్డినేటర్లు, సభ్యులు, కళాశాల, పాఠశాలల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --